ప్రజాశక్తి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ
శుక్రవారం 7-11-2025 పేజీలు : 9



వరంగల్ : ఈ సీజన్‌లో పత్తి, వరి రైతులకు కాలం కలసి రావట్లేదు. పత్తి సాగు చేయడం ఒక ఎత్తయితే విక్రయించుకోవడం మరో సమస్యగా మారింది. ఒక సీజన్‌లో పత్తికి రేటు ఉంటే మరో సీజన్‌లో పడిపోతు న్నది. వానాకాలం సీజన్‌కు సంబంధించి పత్తి పంట అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటుంది. పంట చేతి కందే సమయంలో వాతావరణంలో మార్పుల కార ణంగా అకాల వర్షాలతో దెబ్బతిన్నది. పత్తి రంగు మారడం, సరైన ధర రావడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. అరకొరగా వచ్చిన దిగుబడిని విక్ర యించేందుకు సీసీఐ నిబంధనలు రైతులకు తీవ్ర నిరాశ కలిగిస్తున్నాయి. సీసీఐ నిబంధనలు చూస్తే నెలరోజుల్లో పత్తి అమ్ముకునే పరిస్థితి కానరావడం లేదు. రైతు సాగు చేసిన ఎకరం పత్తిలో 7 క్వింటాళ్ల దిగుబడినే సీసీఐ కొనుగోలు చేస్తోంది. గతంలో ఎక రానికి 12 నుంచి ఆపై క్వింటాలను పరిగణలోకి తీసు కుని ప్రభుత్వం మద్దతు ధరను చెల్లించింది. ప్రస్తుత సీజన్‌కు కేవలం 7 క్వింటాళ్లు మాత్రమే తీసుకుంటా నని మెలిక పెడుతూ ఆన్‌లైన్ నమోదు చేస్తున్నారు. దీంతో రైతుల పరిస్థితి అయో మయంగా మారింది.

# రైతులకు కొనుగోలు కష్టాలు


- సీసీఐ నిబంధనలతో పేరుకుపోయిన పత్తి
- నిండాముంచిన మొంథా తుఫాను - భారీ వర్షాలు, గాలులతో నేలవారిన పొలాలు
- పత్తి, వరికి తేమ నిబంధనలు - అన్నదాతల కష్టాల సాగు



## దేదీప్యమానం కోట గుళ్ళ దీపోత్సవం

- శివ నామస్మరణతో మార్మోగిన గణపేశ్వరాలయం
- ఉదయం నుండి కొనసాగిన భక్తుల రద్దీ
- స్వామి వారికి పంచామృతాలతో రుద్రాభిషేకం
- ఉసిరి మామిడి చెట్ల వద్ద దీపాలు వెలిగించిన మహిళలు
- భక్తులతో కిక్కిరిసిన ఆలయం
- పలువురు ప్రముఖుల ప్రత్యేక పూజలు

4 లో..





## చరిత్రాత్మక నగరం వరంగల్లో ఆర్.ఎస్. బ్రదర్స్ సరికొత్త షోరూమ్ శుభారంభం

- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సినీతార శ్రీ లీల
- ప్రారంభోత్సవానికి భారీగా తరలివచ్చిన నగర ప్రజలు

3

# వరద ముంపు శాశ్వత పరిష్కారానికి పటిష్ట సమగ్ర ప్రణాళికలు రూపొందించండి

**- గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**

**- జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలసి ఇరిగేషన్, బల్దియా ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష**

**- స్టార్మ్ వాటర్ డ్రైన్ లతో పాటు అంతర్గత డ్రైన్స్ లను ప్రణాళికలో ప్రతిపాదించాలి**



**వరంగల్ సిటీ, నవంబర్ 06(ప్రజాజ్యోతి):** సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ మహా నగరాన్ని వరద ముంపు నుండి శాశ్వత పరిష్కారానికి పటిష్ట సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలసి ఇరిగేషన్, బల్దియా ఇంజినీరింగ్ అధికారులతో కలసి మేయర్ సమీక్షించి సమర్థవంతంగా ప్రణాళికను రూపొందించుటకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నగరంలోకి ప్రధానంగా వరద నీరు ఏయే ఎగువ ప్రాంతాల నుండి వస్తుంది, ఉన్న నాలాలు, వాటి సామర్థ్యం, కచ్చా నాలాలు,గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో ఉన్న చెరువులు, ముంపు కాలనీలు, డ్రైన్ లు దక్కులు, ప్రస్తుతం చెరువుల పరిస్థితి, ఆక్రమణలు, నగరం నుండి వరద నీటిని సురక్షితంగా బయటకు పంపేందుకు ఉన్న మార్గాలు, ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో, డ్రైన్ దక్కుల నిర్మాణం, నాలాలు, డ్రైనేజీల విస్తరణ, నిర్మాణ వ్యయం తదితర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరద నీరు సులువుగా ప్రవహించేందుకు శాశ్వత పరిష్కారం లో భాగంగా స్టార్మ్ వాటర్ డ్రైన్ లతో పాటు కాలనీలలో మురుగునీరు వెళ్లుటకు అంతర్గత డ్రైన్స్ లను శాశ్వత సమగ్ర ప్రణాళికలో(డిపిఆర్)లో పొందుపర్చాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జీ డబ్ల్యూఎంసి ఎస్ఈ సత్యనారాయణ, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఈఈ లు రవి కుమార్, సంతోష్ బాబు, డిఈ లు రంగారావు, రవి కిరణ్, కార్తీక్ రెడ్డి, రోజా రాణి, రాజ్ కుమార్, ఇరిగేషన్ అధికారులు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ ఐఏఎస్ అధికారుల బృందం మండలంలో పర్యటన

**వారం రోజులపాటు లెంకలగడ్డ లో బస కు ఏర్పాట్లు**

**అధికారుల బస కు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించిన - జిల్లా కలెక్టర్**



**పలిమెల నవంబర్ 6 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం లెంకలగడ్డ గ్రామంలో శిక్షణా ఐఏఎస్ అధికారుల బృందం బసకు సంబంధించిన ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం రోజునపరిశీలించడం జరిగింది. మండలం లెంకలగడ్డ గ్రామంలో శిక్షణా ఐఏఎస్ అధికారుల బసకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్వయంగా పరిశీలించారు. ఈ నెల 8వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ముస్సోరి నుండి వస్తున్న శిక్షణా ఐఏఎస్ అధికారుల బృందం లెంకలగడ్డ ప్రాథమిక పాఠశాలలో బస చేయనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పాఠశాల భవనం, వసతి, విద్యుత్, నీరు, పారిశుధ్య కార్యక్రమాలు, భద్రత వంటి అంశాలపై అధికారులు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులు స్థానికంగా సమన్వయం చేసుకొని ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనిల్, ఎంపిడివో సాయి పవన్, ఎంఈవో ప్రకాశ్ రెడ్డి మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ కు అంబేద్కర్ నేషనల్ అవార్డు



**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (నవంబర్ 06):** మండలకేంద్రానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ కు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేషనల్ అవార్డు దక్కింది. శ్రీనివాస్ గత 30 సంవత్సరాల నుండి అంబేద్కర్ యువజన సంఘంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, సమాచార హక్కు చట్టం ప్రచార సమితి, ఉచిత న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటీర్ గా ఎన్నో స్వచ్ఛంద సంస్థ కార్యక్రమంలో పాల్గొని సేవా కార్యక్రమాలు నిర్వహించారు.వివిధ సంఘాలలో, సంస్థలలో స్వచ్ఛందంగా సేవ కార్యక్రమాలు చేపట్టినందుకు గాను బుధవారం స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో వారు సిటీ సెంటర్ కల్చర్ ఆడిటోరియం ముషీరాబాద్ హైదరాబాదులో ముఖ్యఅతిథులచేతులమీదుగాఅవార్డుఅందుకున్నారు.భారతదేశం లోని వివిధ రాష్ట్రాల నుంచి అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన వారందరికీ ముఖ్య అతిథుల చేతుల మీదుగా నేషనల్ అవార్డు ప్రధానం చేశారు. భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ నేషనల్ అవార్డును స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవోస్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్, అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ డాక్టర్ టీవీ రామకృష్ణ, ఫిలిం రెడ్డి మల్ల రమేష్ వ్యవస్థాపక సభ్యులు, డాక్టర్ గూడూరు చెన్నారెడ్డి, శంషాబాద్ ఎంఈఓ డాక్టర్ ఇస్లావత్కాసన నాయక్ ల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అవార్డు గ్రహీత శ్రీనివాస్ మాట్లాడుతూ నాకు ఈ అవార్డు బహుకరించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ అవార్డు తీసుకోవడం వల్ల నాకు మరింత బాధ్యత పెరిగిందని రానున్న రోజుల్లో బాధ్యతగా పనిచేసే ఇంక సేవా కార్యక్రమాలు చేపడతానన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి -దళారులను ఆశ్రయించి మోసపోవద్దు -జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దాస్, ఎంపీ ఓ శేషు**




**పర్వతగిరి, నవంబర్ 06(ప్రజాజ్యోతి):** రైతులకు మార్కెట్ సౌకర్యాలను అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయడం జరుగుతుందని డిఆర్డిఎ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దాసు, పర్వతగిరి ఎంపీ ఓ శేషు ఆంజనేయులు అన్నారు. గురువారం మండలంలోని చౌటపల్లి, సోమారం, ఏనుగల్లు, చింత నెక్కొండ దౌలత్ నగర్ గ్రామాల్లో సెర్ప్ గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. ప్రతి రైతు నాణ్యతా ప్రమాణాలను పాటించి గిట్టుబాటు ధర పొందాలని తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం గడ్డి, తాలు, మట్టి, ఇసుక లేకుండా ప్యాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసిన ధాన్యాన్ని తీసుకొని వచ్చి తేమ 17 శాతం ఉండే విధంగా ప్రతి రైతు సహకరించాలని తద్వారా నిర్వాహకులకు రైతులకు మిల్లర్ల నుండి ఎలాంటి సమస్యలు ఉండవని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా సమైక్య అధ్యక్షురాలు రజిత, ఏపిఎం రాజీర్, మండల సమైక్య అధ్యక్షురాలు స్వప్న, సెర్ప్ సీసీలు కొమురయ్య, సుధాకర్, శ్యాసన్, దేవేంద్ర, సీఈఓ శ్రీనివాస్, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, జిపిఓలు సెంటర్ ఇన్చార్జీలు, వివో ప్రతినిధులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, రైతు సమన్వయ సమితి సభ్యులు, పాక్స్ డైరెక్టర్లు, విభిన్న పార్టీల నాయకులు, రైతులు రాజబోయిన శ్రీనివాస్, మట్టపల్లి వెంకన్న, మాధవరావు గోపాలరావు, ఆగయ్య, తోట స్వామి, రత్నాకర్ రావు, కట్టమల్లు, మల్లేష్, సాయిలు, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో నేరెళ్ల రామకృష్ణగౌడ్ కి డాక్టరేట్




**టేకుమట్ల నవంబర్ 6 ప్రజాజ్యోతి న్యూస్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం బూర్నపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల రామకృష్ణగౌడ్ సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ ను హైదరాబాదులోని ఆర్టీసీ క్రాస్ సిటీ కల్చర్ ఆడిటోరియంలో అందుకున్నారు. రామకృష్ణగౌడ్ గత రెండు దశాబ్దాలనుంచివివిధకులసంఘాలనుఏకంచేస్తూ,వారిహక్కులనుసాధించు కోవడంలో కృషి చేస్తూ,అన్ని సంఘాలనుతెలంగాణఉద్యమంలో,ఎస్సీ వర్గీకరణలో,బీసీ రిజర్వేషన్ సాధన ఉద్యమంలో కొనే విధంగా మోటివేషన్ చేయడం,వివిధకారణాలతోఅనారోగ్యాల పాలై ఆసుపత్రులలో చేరిన నిరుపేదలకు మాజీ స్పీకర్,శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్స్ గాని, ఎల్ఓసిలుఇప్పించడం,మృతులకుటుంబాలపరామర్శలకు,శుభా అశు భకార్యక్రమాలకునాయకులనుపిలిపించి ఆకుటుంబాలకు భరోసాను కల్పించడం, రైతులకు,కార్మికులకు ప్రభుత్వ పథకాల గురించి అవగాహనకల్పించడంతోపాటు,ప్రభుత్వపథకాలకుదరఖాస్తుచేసుకోవడం లో సహకరించడం, నిత్యం టేకుమట్ల మండలంలో ఏసమస్య ఉన్న తానుముందుండి పరిష్కార మార్గం కోసం కృషి చేయడం వంటి సామాజికకార్యక్రమాలను వివిధ పత్రికల ద్వారా,సామాజిక మధ్యమాల ద్వారా గుర్తించిన ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి సేవ సొసైటీ ఇండియావ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ టేకుమట్ల మండలం నుంచి సామాజిక సేవలో రామకృష్ణగౌడ్ కి గౌరవ డాక్టరేట్ పురస్కారానికి ఎంపిక చేసి,హైదరాబాదులో ముఖ్య అతిథులు గా డాక్టర్ గూడూరు చెన్నారెడ్డి,డాక్టర్ టీవీ రామకృష్ణ,ఎంఈఓ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ ఫిలిం ప్రొడ్యూసర్ మల్ల రమేష్,శంషాబాద్ ఎంఈఓ డాక్టర్ ఇస్లావత్ కాసననాయక్ లు స్ఫూర్తిసేవసమితిఆధ్వర్యంలో రామకృష్ణగౌడ్ ని సన్మానించి గౌరవ డాక్టరేట్ ని అందించారు. ఒక మారుమూల ప్రాంతం నుంచి తన సేవలను గుర్తించి తనకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసినస్ఫూర్తి సేవ సమితి కి డాక్టర్ రామకృష్ణ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్నారిని ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ మండల నాయకులు



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్06:**
గణపురం మండలం బస్వరాజుపల్లి గ్రామానికి చెందిన మొగిలిచర్ల విజయ- ప్రభాకర్ గార్ల ఏకైక పుత్రిక నూతన వస్త్ర, ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారి కీర్తన ని ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, మాజీ సొసైటీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ చెరుకు కుమారస్వామి, నాయకులు మార్త శ్రీనివాస్, దాసరి రాములు, అట్కాపురం బీష్మచారి, చింటు, మధు, రాజేందర్, తదితరులు పాల్గోన్నారు.

# ఆలయ అభివృద్ధికి లక్ష విరాళం గుడి వంశీధర్ రెడ్డి


**లింగాల గణపురం, నవంబర్,06 (ప్రజాజ్యోతి):-**మండలంలోని



వీరాచల జీడికంటి రామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి కి లక్ష రూపాయలు విరాళం అందించిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు లింగాల గణపురం మండల మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి ఆలయ అభివృద్ధి లో భాగంగా ఈ నెల 01 వ రోజు ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపు మేరకు నేడు ఆలయ ఈఓ వంశీ కి అందజేశారు.

# జీడిగంటి వీరాచల ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**లింగాల గణపురం, నవంబర్, 6 (ప్రజాజ్యోతి)::-**మండలంలోని జీడికల్ లోని



విరాచల జీడికంటి శ్రీ రామచంద్ర స్వామి ఆలయంలో 54లక్షల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఆలయ ఆవరణలో ఈజిఎస్, ఎస్డిఎఫ్, ఎంపీ నిధుల ద్వారా నిర్మించిన సిసి రోడ్డు, కోనేరు వరకు మెట్ల నిర్మాణం, హైమాస్ లైట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరి సహకారంతో జీడికల్ రామచంద్ర స్వామి ఆలయానికి పూర్వ వైభవం తీసుకురావాలన్నదే నా ఆలోచన అని తెలిపారు. ఆలయ అభివృద్ధికి దాతలను సంప్రదించి భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు దాతల సహకారం తీసుకోవాలని ధర్మకర్తల మండలికి సూచించారు. ఇంకా బస్టాండ్ నుండి దేవస్థానం వరకు రోడ్డు నిర్మాణం, సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసుకోవాల్సి ఉందని అన్నారు. స్వామి బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండాఏర్పాట్లు ఉండాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. భక్తుల సౌకర్యం కోసం దేవస్థానం నుండి ఒక హెల్ప్ లైన్, పోలీస్ శాఖ నుండి ఒక హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆలయ అభివృద్ధిలో రాజకీయాలు అవసరం లేదని, ఆలయం జరిగిన అభివృద్ధిని, భక్తులకు కల్పించిన వసతులను ప్రజల్లోకి తీసుకు వెళ్లి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి రామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతం అయ్యే విధంగా ప్రతీ ఒక్కరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఆర్డివో గోపినాథ్, ఆలయ చైర్మన్, డైరెక్టర్లు, మార్కెట్ వైస్ చైర్మన్, మండల నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రాత్మక నగరం వరంగల్లో ఆర్.ఎస్. బ్రదర్స్ సరికొత్త షోరూమ్ శుభారంభం

### - ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సినీతార శ్రీ లీల - ప్రారంభోత్సవానికి భారీగా తరలివచ్చిన నగర ప్రజలు



**వరంగల్ సిటీ, నవంబర్ 06(ప్రజాజ్యోతి):**
రీటైల్ వ్యాపారంలో బ్రాండ్ ఇమేజ్ సృష్టించిన ఆర్.ఎస్. బ్రదర్స్, దక్షిణ భారతదేశంలో విస్తరణలో భాగంగా గురువారం తెలంగాణలో ప్రధాన నగరం అయిన వరంగల్ లో తమ సరికొత్త షోరూమ్ ను అంగరంగ వైభోగంగా శుభారంభం చేసింది. వ్యాపారరంగంలో ప్రముఖ దార్శనికులైన పి.వెంకటేశ్వర్లు, ఎస్.రాజమౌళి, టి.ప్రసాదరావు మరియు దివంగత పి. సత్యనారాయణ సుదూర దృష్టితో ప్రణాళికాబద్ధంగా నెలకొల్పిన ఆర్.ఎస్. బ్రదర్స్ సంస్థ- సంప్రదాయాన్ని, ఆధునిక ఫ్యాషన్లను మేళవించి భారతదేశ వ్యాప్తంగా కొనుగోలుదారులకు చేరువవుతోంది. అందులో భాగంగా వరంగల్లోని సరికొత్త షోరూమ్ వైవిధ్యభరితమైన అభిరుచులు కలిగిన నగరవాసుల హృదయాల్ని చూరగొంది. ప్రముఖ సినీతార శ్రీలీల జ్యోతిని వెలిగించి, కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆమె సరికొత్త షోరూమ్ను సందర్శించి వరంగల్ లోని షాపింగ్ ప్రియులకు ఇది అందమైన కొనుగోలు గమ్యంగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆర్.ఎస్. బ్రదర్స్ రీటైల్ ఇండియా లిమిటెడ్ సంస్థ డైరెక్టర్లు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, వినియోగదారుల అభిరుచుల వైవిధ్యానికి తగినట్లుగా తమ బ్రాండ్ మరింతగా విస్తరిస్తుందని అన్నారు. మారుతున్న పోకడలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు నాణ్యతతో, సరసమైన ధరలతో కొత్తదనాన్ని అందించగలమని, ఇతర ప్రాంతాలలో కొత్త షోరూమ్స్ నెలకొల్పనున్నామని చెప్పారు. వరంగల్లో షోరూమ్లో విక్రయానికి అందుబాటులో ఉంచిన వస్త్ర వైవిధ్యంలో కుటుంబంలోని అన్ని తరాల అభిరుచులను ప్రతిబింబించే వుమెన్ వేర్, మెన్స్ వేర్, కిడ్స్ వేర్ రూ.149ల ప్రారంభ ధరతో కొనుగోలుదారులను ఆకట్టుకున్నాయి. కంచిపట్టు చీరలు, డిజైనర్ లెహెంగాలు మొదలుకుని పర్వదినాల్లో ధరించే కుర్తాలు, ఆకర్షణీయమైన వెస్ట్రన్వేర్ వంటివి కొనుగోలుదారులను ఆకర్షిస్తున్నాయి. సంస్థ చైర్పర్సన్ మరియు హోల్ టైం డైరెక్టర్ పొట్టి వెంకటేశ్వర్లు, తమ వరంగల్ షోరూమ్లో వెడ్డింగ్ కలెక్షన్స్, పెళ్లి కుమార్తె సంప్రదాయ వస్త్రాలంకరణకు సంబంధించిన సాధికారికమైన పనితనంలోని ప్రత్యేకత గురించి వివరించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సీర్ణ రాజమౌళి- భారతదేశ వ్యాప్తంగా కొనుగోలుదారుల అభిరుచుల్ని. తాజా ఫ్యాషన్లను ప్రతిబింబించే వస్త్రశ్రేణి తమ వద్ద లభిస్తోందని చెప్పారు. సంస్థ హోల్ టైం డైరెక్టర్ తిరువీధుల ప్రసాదరావు వరంగల్ వాసులకు హృదయపూర్వక స్వాగతం పలుకుతూ వరంగల్లోని కొనుగోలుదారులు మెచ్చుకునే వైవిధ్యభరిత వస్త్రశ్రేణి ఆకర్షణీయమైన ఫ్యాషన్లతో, అందుబాటు ధరలలో ఒకే చోట లభిస్తోందని, పండగలు, వివాహాది శుభకార్యాలకు అవసరమైన షాపింగ్ కోసం తమ షోరూమ్కి విచ్చేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో వరంగల్ నగరానికి చెందిన ప్రజాప్రతినిధులు, ప్రముఖులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నేడు "వందేమాతరం" సామూహిక గీతాలాపన : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 06 (ప్రజాజ్యోతి) :**
మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ వందే మాతరం జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 07న (శుక్రవారం) రాష్ట్ర వ్యాప్తంగా ఆ గీతాన్ని సామూహిక గానం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉదయం 10.00 గంటలకు వందేమాతరం సామూహిక గీతాలాపన ఉంటుందని అన్నారు. కలెక్టరేట్ సహా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో "వందే మాతరం" గీతాన్ని సామూహికంగా ఆలపించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని విధిగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో కూడా ఆలపించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# బీజేపీ కుటుంబ సభ్యులను కంటికి రెప్పాలా కాపాడుకుంటా

### -నరేడ్ల ఆగమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ కాలిప్రసాద్ రావు




**సంగెం(గీసుగొండ),నవంబర్06(ప్రజాజ్యోతి):**
15 డివిజన్ గొర్రెకుంటలో ఇటీవల మరణించిన బీజేపీ పార్టీ 15 డివిజన్ బూత్ 141 నారెడ్ల రాములు తల్లి గారైన నరేడ్ల ఆగమ్మ కుటుంబాన్ని గురువారం రోజున బీజేపీ పార్టీ పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 15డివిజన్ అధ్యక్షులు ల్యాదల్ల ప్రభాకర్,జిల్లా కౌన్సిల్ నెంబర్ బిల్లా రమేష్,సంగెం మండల అధ్యక్షులు చంద్రమౌళి,గీసుగొండ మండల అధ్యక్షులు కొంగర రవి,15 డివిజన్ జనరల్ సెక్రెటరీ రాధారావు మల్లికార్జున్,గుండబోయిన రంజిత్,శక్తి కేంద్ర ఇంచార్జ్ పిల్లల రవీందర్ గౌడ్,కందుల రవి వర్మ,బూత్ అధ్యక్షులు జల్లా నాగరాజు,కొట్టే ప్రశాంత్ దారం చైతన్య,తదితరులు పాల్గొన్నారు.

# దేదీప్యమానం కోట గుళ్ల దీపోత్సవం

**-శివ నామస్మరణతో మార్మోగిన గణపేశ్వరాలయం-ఉదయం నుండి కొనసాగిన భక్తుల రద్దీ**

**-స్వామి వారికి పంచామృతాలతో రుద్రాభిషేకం -ఉసిరి మామిడి చెట్ల వద్ద దీపాలు వెలిగించిన మహిళలు**

**-భక్తులతో కిక్కిరిసిన ఆలయం-పలువురు ప్రముఖుల ప్రత్యేక పూజలు**



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్06:**
కార్తీక పౌర్ణమి పర్వదినాన దీపోత్సవంతో కోట గుళ్ళు దేదీప్య మానంగా భక్తులకు దర్శమిచ్చాయి గణపేశ్వరాలయం కోట గుళ్ళు వేయి వెలుగుల కాంతులతో భక్తుల్లో భక్తి భావం నింపాయి మండల కేం ద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయంలో కార్తీక పౌర్ణమి దీపో త్సవం సందర్భంగా ఉదయం అర్చకులు గంగాధర్ , జూలపల్లి నాగరాజు లు మొదట గణపతి పూజ నిర్వహించారు. తెల్లవారుజామున కార్తిక దీపాలను వెలిగించి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తుల ధరలు వచ్చి స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలో కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవాన్ని పురస్క రించుకొని 21వేల దీపాలను వెలిగించారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయం ప్రాంగణంలో దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలోని ఉసిరి, మేడి, జమ్మి, మారేడు వృక్షాల వద్ద దీపాలు వెలిగించి ప్రసాదాలు సమర్పించారు. సాయంకాల సమయంలో 6 గంటలకు ఆలయంలో ఏర్పాటుచేసిన 21 వేల దీపాల ను వెలిగించి పాఠశాలల విద్యార్థినీలు, మ హిళల సహకారంతో దీపోత్సవ కార్యక్ర మాన్ని పరిరక్షణ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన 21 వేలదీపాలు వెలిగించడంతో ఆలయ ప్రాంగణం మొత్తం దీపాల కాంతులతో విరాజిల్లింది. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రముఖులు గణపేశ్వరాలయం కోటగుళ్లలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించారు అనంతరం మహిళలకు వాయినాలు సమర్పించారు. భూపాలపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ గౌడ్ ఎస్ఐ రేఖ అశోక్ లు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించా రు. . దీపోత్సవ కార్యక్రమం సుమారు 5 గంటల పాటు కొనసాగింది.



## "క్రీ.శే.తీగల సుగుణమ్మ"..కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు

**సంగెం,నవంబర్06(ప్రజాజ్యోతి):**
మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీ.శే.తీగల రవీందర్ గౌడ్,ప్రముఖ న్యాయవాది బార్ కౌన్సిల్ మాజీ జిల్లా అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ తల్లి తీగల సుగుణమ్మ ఇటీవల మరణించగా గురువారం రోజున భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పరకాల నియోజకవర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాలిప్రసాద్ రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సంగెం మండల అధ్యక్షులు దామెరుపుల చంద్రమౌళి,గీసుగొండ మండల అధ్యక్షులు కొంగర రవి,హైకోర్టు అడ్వకేట్ తీగల రాజేష్,తీగల




కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నేషనల్ సేవ అవార్డు అందుకున్న

**-అంబేద్కర్ యువజన సంఘం గణపురం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్**




**గణపురం ప్రజాజ్యోతి నవంబర్06:**
హైదరాబాదులో ఆర్టీసీ క్రాస్ సిటీ కల్చర్ ఆడిటోరియం లో స్ఫూర్తి సేవ సొసైటీ ఇండియా వ్యవస్థాపకులు చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారిని గుర్తించి వారికి అవార్డులు ప్రధాన చేయడం జరిగింది గణపురం మండలము అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి అంబేద్కర్ నేషనల్ సేవా అవార్డు ముఖ్య అతిథులు డాక్టర్ గూడూరు చెన్నారెడ్డి డాక్టర్ టీవీ రామకృష్ణ ఎంఈఓ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ ఫిలిం ప్రొడ్యూసర్ మల్ల రమేష్ శంషాబాద్ ఎంఈఓ డాక్టర్ ఇస్లావత్ కాసన నాయక్ చేతుల మీద స్ఫూర్తి సేవ సమితి ఆధ్వర్యంలో అందించడం జరిగింది మమ్మల్ని గుర్తించి అవార్డు అందించిన స్ఫూర్తి సేవా సమితి వారికి పేరుపేరునా రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

## పేద మహిళల ఆర్థిక అభ్యున్నతి కై స్త్రీ నిధి

**క్రెడిట్ ప్లాన్ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలి వేగవంతంగా లోన్ రికవరీ**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 06 (ప్రజాజ్యోతి) :**
స్త్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ పనితీరు, ఆర్థిక ప్రణాళికలు రుణాల పంపిణీ మీద జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో రివ్యూ నిర్వహించారు. ముందుగా స్త్రీ నిధి క్రెడిట్ ప్లాన్ మీద రివ్యూ చేస్తూ బ్యాంకు లింకేజి రుణాలకు సంబందించి ఎస్ హెచ్ జి సంఘాలు లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఎస్ హెచ్ జి లో కొత్త సభ్యులను చేర్చుకోవాలని ప్రతి మంగళవారం, శనివారం రికవరీ డే గా పెట్టుకోని వచ్చే మార్చ్ 2026 వరకు జిల్లా లో ఎన్ పి ఏ లేకుండా స్త్రీ నిధిలో బ్యాంకు లింకేజి, సామాజిక పెట్టిబడి నిధిలో ఎలాంటి డ్యూ లేకుండా చూడాలన్నారు. క్లస్టర్ స్థాయిలో, బ్యాంకు లెవల్ లో మీటింగ్ పెట్టుకోని లోన్ రికవరీ మీద రివ్యూ చేయాలన్నారు.నిధులను దుర్వినియోగం చేసినట్లు సోషల్ అడిట్ లో తెలీతే అట్టి వారికినోటిస్ లు ఇచ్చి 15 రోజుల లోగ లోన్ రికవరీ చేయాలన్నారు. లోన్ భీమా, ప్రమాద భీమా కి సంబందించిన పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎంపీడీఓ లు, ఏపీఎం లు సమన్వయము గా పనిచేసి నెలకి ఒకసారి సమావేశాన్ని పెట్టుకొని జిల్లాను రాష్ట్ర స్థాయి లో ఎన్ పి ఏ లేని ఆదర్శ జిల్లా గా మార్చాలాన్నారు. మండలానికి ఒక ఇటుకల తయారీ, సెంట్రింగ్, పరిశ్రమను ఏర్పాటు చేయాలన్నారు. ఉల్లాస్, టాస్ కార్యక్రమంలో భాగం గా నమోదు అయిన ప్రతి ఎస్ హెచ్ జి సభ్యురాలు పరీక్షలలో ఉత్తిర్నత అయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాలో 50వనితా టీ స్టాల్ ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డీఓ వసంత, ఏపిడి నూరోద్దీన్, స్త్రీ నిధి డైరెక్టర్ భాగ్య లక్ష్మి,, స్త్రీ నిధి ఆర్ఎం నిర్మల, ఎంపీడీఓ లు, ఏపిఎం లు, సీసీ లు తదితరులు పాల్గొన్నారు.

## చేన్నరావుపేట గ్రామ కాంగ్రెస్ నూతన వర్కింగ్

**ప్రెసిడెంట్ గా లక్క విజేందర్.**

**చెన్నారావుపేట నవంబర్ 6 ( ప్రజా జ్యోతి):**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు చెన్నారావుపేట గ్రామ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు.గ్రామ కాంగ్రెస్ నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ గా లక్క విజేందర్ నియామకం..ఈ సందర్భంగా ఇటీవల గ్రామ శాఖ అధ్యక్షుడి గా ఎన్నికైన నూతన అధ్యక్షుడు కంది నారాయణ రెడ్డి మాట్లాడుతూ చెన్నారావుపేట గ్రామంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని విజ్ఞప్తి చేసారు.గౌరవ అధ్యక్షులు గా తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శిగా కోల విజయ్ ఉపాధ్యక్షులుగా తోట రాము ధరమ్ సోతు ఆల్యా జంగిలి సంపత కోశాధికారిగా మాచర్ల ఎల్లా గౌడ్ సంకటి చంద్రమౌళి సహాయ కార్యదర్శి.సిద్ధ క్రాంతి కుమార్ గోపు శ్రీనివాస్ రెడ్డి జెట్టబోయిన వీరభద్రయ్య కార్య వర్గ సభ్యులు కేంచ కుమారస్వామి దొంతి శ్రీనివాస్ గౌడ్ ఆరే కట్టయ్య వనపర్తి చేరాలు ఉప్పుల వీర స్వామి లక్క స్వామి లని బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు మధు సుధన్ రెడ్డి మండల కార్యదర్శి చేవ్వ వెంకన్న మాజీ సర్పంచ్ మేకల నర్సయ్య మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ బీసీ సెల్ మండల కార్యదర్శి చేవ్వ సంపత్ మాజీ ఎంపీటీసీ ధోని కమలమ్మ మెంతుల రమేష్ చేవ్వ బక్కన్న జెపాల్ రెడ్డి చిట్టె రవి మోహన్ రెడ్డి హంస భద్రయ్య గుగులోత్ నాని మంగ సదయ్య అజ్మీరా జంప అల్లాడి భారతయ్య తదితరులు పాల్గొన్నారు.



# పెంకుటిల్లు నేలమట్టం తప్పిన ప్రమాదం

**నిర్లక్ష్యంగా రెవెన్యూ అధికారుల తీరు**



**ఏటూర్ నాగారం నవంబర్ 06 ప్రజా జ్యోతి:**
మండలంలోనీ కొండయి గ్రామంలో అంబాల భక్కమ్మ. పుల్లయ్య దంపతుల పెంకుటిల్లు ప్రమాదవశాత్తు గురువారం తెల్లవారుజామున ఒక్కసారిగా కూలిపోయింది. వివరాలు ఇలా ఉన్నాయి గత కొంతకాలంగా కురిసిన వర్షాల కారణంగా వర్షాలకు పలు ఇల్లు గోడలు తడిచి పోవడం జరిగింది. భూరుద నీరు చేరి నిమ్ము చేరి. ఉదయం ఒకసారిగా పెంకుటిల్లు కూలిపోయింది జరిగిన సమయంలో దంపతులు ఇద్దరు ఆరు బయట ఇంటి పనులు చేసుకుంటూ ఉండటం వల్ల ప్రాణ ప్రాయం తప్పింది. ఇంట్లో బీరువా సామాగ్రి పూర్తిగా ధ్వంసం అయిందినీ బాధిత కుటుంబ సభ్యులు వాపోయారు. స్థానిక సంఘటన స్థలానికి గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్ చేరుకొని వివరాలు సేకరించి ఉన్నత అధికారులకు సమాచారం అందజేశారు. స్థానికంగా అందుబాటులో లేని రెవెన్యూ అధికారులు గ్రామ పరిపాలన అధికారి. (జి పి ఓ) గ్రామస్తులు ఎవరూ కూడా తమకి సమాచారం అందివ్వలేదు. మేము అక్కడికి వెళ్లలేదు అనే నిర్లక్ష్యం సమాధానం చెప్పడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాల్సిన స్థానిక రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉండకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్ ద్వారా పెంకుటిల్లు కూలిన బాధితులను స్థానిక రెవెన్యూ కార్యాలయం పిలిపించుకొని ఆర్థిక సహాయం అందించినట్లు బాధితులు తెలిపారు.గత%శీ% లో కురిసిన వర్షాల కారణంగా. పలు ఇండ్లు తడిసి ఇళ్ళలోకి వరద నీరు చేరి ఎప్పుడూ కూలిపోవడం జరుగుతుందో తెలియని భయంకర పరిస్థితి నెలకొంది అంటూ గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో సర్వ చేసి అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేసి ఆదుకోవాలినీ గ్రామస్తులు కోరుతున్నారు.ఇండ్లు కూలిన బాధిత కుటుంబం కి నష్టపరిహారం చెల్లించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. దళిత కుటుంబానికి చెందిన పెంకుటిల్లు ప్రమాదవశాత్తు కూలిపోవడంతో రెవెన్యూ అధికారులు కనీసం సందర్శించలేదని. ఇల్లు నేలమట్టమై సర్వం కోల్పోయి పుట్టడు దుఃఖంలో ఉన్న బాదిత కుటుంబాన్ని ఏటూర్ నాగారం కార్యాలయానికి పిలిపించుకొని విధి నిర్వహణలో నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పేర్ని రాజాలు మృతుని కుటుంబాన్ని పరామర్శించిన

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు**



**రఘునాథపల్లి, నవంబర్ 6 (ప్రజాజ్యోతి):**
రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన పెర్నె రాజు గురువారం ఉదయం అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం జరిగింది.అయన మరణ సమచారం తెలుసుకున్న జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారిజోడు రాంబాబు వారి స్వగృహానికి వెళ్లి రాజు మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనం తరం అయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూ తిని తెలియజేశారు. పరామర్శించిన వారిలో జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎం.డి భాష్మియా, మాజీ ఎంపిటిసి పేర్నె ఉష- రవి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మినుముల వెంకట్ రెడ్డి, నాయకులు గొరిగే రవి,బిర్రు మధు, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కడారి రవి తదితరులు ఉన్నారు.

# ఐఎఫ్ డబ్ల్యూజే స్ఫూర్తితో జర్నలిస్టుల సమస్యలపై పోరాటం

**- ఘనంగా వజ్రోత్సవ వేడుకలు**



**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 06 ( ప్రజాజ్యోతి) :**
దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడిన ఘన చరిత్ర ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే) సంఘానిదే అని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్ గౌడ్ అన్నారు. ఈ సంఘం దేశంలోనే మొటమొదటి జర్నలిస్టు సంఘం అని వారన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే ఆవిర్భవించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా గురువారం జనగామ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజే ఎఫ్) ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలు జరిపారు. ఈ వేడుకల్లో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నీల నరేష్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతక్రింది కృష్ణమూర్తి పాల్గొని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘం గత 75 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై చేస్తున్న పోరాటాలను, సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నీల నరేష్ బాబు మాట్లాడుతూ ఐఎఫ్ డబ్ల్యూజే దేశంలోనే తొలి జర్నలిస్టు యూనియన్ అని 1950 అక్టోబర్ 28న ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిందని అన్నారు. దేశ వ్యాపితంగా 30 వేలకు పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని, దేశంలోనే 28 రాష్ట్రాలతో పాటు శ్రీలంక, నేపాల్, భూటాన్ తదితర పొరుగు దేశాల జర్నలిస్టు సంఘాలతో సంబంధాలు కలిగి జర్నలిస్టుల సమస్యలపై అంతర్జాతీయ స్థాయిలో కూడా పోరాటాలు చేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ఐఎఫ్ డబ్ల్యూజే కొన్ని ప్రధాన డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తున్నదని, ప్రధానంగా జర్నలిస్టుల రక్షణ చట్టం, జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథకాలు, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం వంటి డిమాండ్ల సాధనకు పోరాటం చేస్తుందని అన్నారు. అమలు చేయాలి. దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యతను కొనసాగిస్తూ కనీస వేతనం కోసం వేజ్ బోర్డు అమలు చేయాలని కూడా డిమాండ్ చేస్తుందని చెప్పారు. అదేవిధంగా రాష్ట్రంలో జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులను అందించి అన్ని కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రులలో జర్నలిస్టులకు వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్ డబ్ల్యూజే స్ఫూర్తితో డిమాండ్ల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు చింతల మధుకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు వేముల నర్సింగమ్, నాయకులు దామెర రాజు, ఈగం సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేటలో జిల్లా అడిషనల్ కలెక్టర్ జిల్లా విద్యాశాఖాదికారి

**పింకేష్ కుమార్ ఆకస్మిక పర్యటన**



**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 06 (ప్రజాజ్యోతి) :**
జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖాదికారి పింకేష్ కుమార్ బచ్చన్నపేట మండలంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని గురువారం అకస్మాత్తుగా సందర్శించారు. మూడంతస్తులతో నిర్మించిన నూతన భవనాలను పరిశీలించారు. వరండాలో పూర్తిగా గ్రిల్స్ పెట్టాలని, విద్యార్థుల భద్రతకు అనుకూలంగా ఉండాలని ఇంజనీర్ లకు, కాంట్రాక్టర్ లకు సూచించారు. నూతన భవనం చుట్టూ మొక్కలు నాటి సుందరీకరణ చేయాలని పాఠశాల ప్రత్యేక అధికారిణి కి సూచించారు.

పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేయాలని, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలని, వచ్చే పదవ, ఇంటర్ వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాల సాధనకు కృషి చేయాలని కోరారు. పాఠశాల స్టోర్ గదిని గమనించి కూరగాయలు, ఆహార సామాన్లను పరిశు భ్రంగా ఉంచాలని విద్యార్థుల ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న తరగతి గదులను ఉపయోగించరాదని, ప్రాథమిక పాఠశాలకు సంభందించిన 2 గదుల్లో ఉన్న ఇతర డిపార్ట్మెంట్ వారిని ఖాళీ చేయించి వాటిని వినియోగించుకోవాలని సూచించారు, అందులో పని చేస్తున్న అంగన్వాడి సెంటర్ ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఖాళీ చేయించడంలో ప్రాథమిక పాఠశాల వారికి సహకరించాలని ఎంపీడీవో ను ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల పోచన్నపేట ను సందర్శించారు. అక్కడ పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కొరకు పాఠశాలలో పైలెట్ ప్రాజెక్టుగా వేసిన వాల్ పెయింటింగ్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్నం భోజనం, రీడింగ్ కార్నర్స్ ను పరిశీలించారు. విద్యార్థుల రోజు వారి హాజరును పెంచాలని, తల్లి తండ్రులతో మాట్లాడి విద్యార్థుల గైర్హాజరును తగ్గించాలని ఉపాధ్యాయులను కోరారు. పూర్వ ప్రాథమిక పాఠశాల ఇన్స్ట్రక్టర్, ఆయా బాధ్యత తీసుకొని పూర్వ ప్రాథమిక పాఠశాల గురించి గ్రామంలో ప్రచారం చేయాలని, విద్యార్థుల సంఖ్యను పెంచాలని వారిని కోరారు. విద్యార్థులు పరిశుభ్రమైన, ఆరోగ్యకర మైన మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయులను కోరారు. పాఠశాల ఆవరణలో ఉన్న చెత్త, చెట్ల పొదలను శుభ్రం చేయాలని, విద్యార్థులు గేమ్స్ ఆడటానికి అనుకూలంగా గ్రౌండ్ ను తయారుచేయాలని ఉపాధ్యాయులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ శ్రీనివాస్, జిసిడిఓ గౌసియా బేగం, ఎంఇఓ వెంకటరెడ్డి, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ డిఈ రవీందర్ , ఎంపిఓ మల్లికార్జున్ లు ఉన్నారు.

# సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యంగా మహిళా సంఘాలకు శిక్షణ



**వాజేడు, నవంబర్ 06, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయం, విద్యాశాఖ, డీఆర్ డిఏ సమన్వయంతో సంపూర్ణ అక్షరాస్యతసాధించే లక్ష్యంతో ఎంఈఓ తేజవత్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన గురువారం మహిళా సంఘాల సభ్యులకు రిసోర్స్ పర్సన్ లతో సెర్ప్ కార్యాలయంలో ఒకరోజు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఉల్లాస్,టాస్ జిల్లా సమన్వయకర్త పీర్ల కృష్ణ బాబు పాల్గొని మాట్లాడుతూ అమ్మకు అక్షరమాల అనే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏమిటనగా అనివార్య కారణాల వల్ల చదువుకు దూరమైనటువంటి పెద్దవారిని, మహిళలను మరలా చదువు వైపు ప్రోత్సహించి, దీని ద్వారా వయోజనులను వృద్ధిలోకి తీసుకురావడం జరుగుతుందని తెలియజేసారు. అనంతరం ఎంఈఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళలలో అక్షర జ్యోతులు వెలిగించాలని ప్రభుత్వం సంకల్పించిందని, నిరక్షరాస్యత నిర్మూలన కొరకు అర్థాంతరంగా చదువు మానేసిన వారికి విద్యను అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యవరణ చేశాయని, వాజేడు మండలంలో లెర్నర్స్ (చదువు నేర్చుకునే వారు) 1449 మంది ఉండగా వాలంటీర్ లను 177 మందిని గుర్తించి మ్యాచింగ్ బ్యాచ్ చేసి ఒక వాలంటీర్ కి 10 మంది లెర్నర్ లను విభజన చేసి విద్యను అందించే విధంగా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. అదే విధంగా సెర్ప్ ఏపిఎం సతీష్ మాట్లాడుతూ మండలంలో సంపూర్ణ అక్షరాస్యతే ఆశయంగా ప్రత్యేక కార్యచరణతో మండలంలోని నిరక్షరాశుల గుర్తింపును చేపడతామని, ఈ ప్రక్రియను మండల విద్యాశాఖతో పాటు గ్రామీణ అభివృద్ధి శాఖల సహకారంతో ముందుకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు రాజేశ్వరి, సునీత, సెర్ప్ సీసీలు మల్లేశ్వరి, వెంకటలక్ష్మి, సత్యనారాయణ, అకౌంటెంట్ భవాని, విఓఏ లు, విఓ లు, పాలకవర్గం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు పిల్లలు ఉన్నవారికి ఎన్నికల్లో అవకాశం - ప్రభుత్వ నిర్ణయంపై తీవ్ర విమర్శలు



**రేగొండ ప్రజాజ్యోతి నవంబర్ 6:** తెలంగాణ ప్రభుత్వం తాజాగా ముగ్గురు పిల్లలు ఉన్నవారికి కూడా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది.ఇప్పటివరకు ఇద్దరు పిల్లలకు మించినవారికి ఎన్నికల్లో పోటీ చేయరాదని ఉన్న నిబంధనను సవరించడం ద్వారా ప్రభుత్వం సమాజంలో సున్నితమైన అంశాన్ని తాకిందని పలు వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.ముందుగా అమలులో ఉన్న ఈ నిబంధన ప్రజల్లో కుటుంబ నియంత్రణపై అవగాహన పెంపు, విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి రంగాల్లో సమతుల్యత కాపాడడానికే ఉద్దేశించబడింది.కానీ తాజాగా ఆ నిబంధనను రద్దు చేయడం ప్రభుత్వం అభివృద్ధి సూత్రాలకు విరుద్ధంగా ఉందని నిపుణులు పేర్కొంటున్నారు.బిఆర్ఎస్ యువనేత బానోత్ వినోద్ కుమార్ ఈ నిర్ణయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పత్రికకు ఒక ప్రకటన విడుదల చేశారు.ఆయన మాట్లాడుతూ , "జనాభా నియంత్రణకు ఆటంకం కలిగించే ఈ నిర్ణయం తెలంగాణ అభివృద్ధికి వెన్నుపోటు లాంటిదే. గవర్నర్ ఆమోదం ఇవ్వడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేక చర్య. ప్రభుత్వం వెంటనే ఈ జీఓ ని రద్దు చేయాలి," అని డిమాండ్ చేశారు.సామాజిక సంస్థలు, ప్రజా సంఘాలు కూడా ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, అధిక జనాభా వలన నిరక్షరాస్యత, నిరుద్యోగం, పేదరికం వంటి సమస్యలుమరింతతీవ్రతరమవుతాయని హెచ్చరించాయి.ప్రభుత్వ నిర్ణయాలు ప్రజల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపకూడదని సూచించాయి.పౌర సమాజం తరపున వినోద్ మాట్లాడుతూ , "ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలను పక్కనబెట్టి రాజకీయ లాభాల కోసం ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం సరికాదు. ఖాళీగా ఉన్న మంత్రి పదవులను భర్తీ చేసి పరిపాలనలో స్థిరత్వం తీసుకురావడమే నిజమైన అభివృద్ధి సూచీ అవుతుంది," అని వ్యాఖ్యానించారు.ప్రస్తుతం ఈ నిర్ణయం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం తమ నిర్ణయాన్ని సమర్థించుకునే ప్రయత్నంలో ఉండగా, ప్రజలు మరియు ప్రతిపక్షాలు ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని గళమెత్తుతున్నాయి.ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు హింగే మహేందర్,కరుణాకర్ రెడ్డి,పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,సామల పాపిరెడ్డి, యూత్ నాయకులు శంకర్ పాల్గొన్నారు.

# బుగులోని వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న టిఆర్పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్



**రేగొండ ప్రజాజ్యోతి నవంబర్ 6:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరిలో శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్,దర్శనానంతరం రవి పటేల్ మాట్లాడుతూ ఇక్కడ స్వయంభుగా నిలిచిన శ్రీ భూగులోని వెంకటేశ్వర స్వామి అత్యంతభక్తిశ్రద్ధలతోరాష్ట్రవ్యాప్తంగాప్రజలుదర్శించుకుంటారు,వారి కోరికలు నెరవేరాలని పాడి,పశువు సమృద్ధిగా ఉండాలని ప్రజలందరికీ వెంకటేశ్వర స్వామి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని రవి పటేల్ ఆకాంక్షించారు.ప్రకృతి అవనీయత ఒడిలో చిన్న పెద్ద తేడా లేకుండా గుట్టలు చెట్లు ఆహ్లాదకరమైన వాతావరణం ఆస్వాదిస్తూ ఆనందంగా ప్రజల మొక్కులు తీర్చుకుంటారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ యొక్క క్షేత్రాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలి దగ్గరలో ఉన్న పాండవుల గుట్ట ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పేరు పొందినందున ఈ రెండు గుట్టలను నిత్యం ప్రజలు దర్శించుకునే విధంగా ప్రభుత్వాలు చొరవ తీసుకొని మంచి వసతులు కల్పిస్తూ పర్యాటక కేంద్రంగా మార్చడం వల్ల ప్రజలు ఆహ్లాదంగా తమ మొక్కులు చెల్లించుకుంటారు.ఈ దర్శన కార్యక్రమంలో టి ఆర్ పి పార్టీ తిరుమలగిరి నాయకులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో మరియు ఉషికే ఓదెలు అనంతుల సంపత్ పబ్బ వెంకన్న మోటపోతుల సమ్మయ్య నీలరపు రమేష్ బొజ్జ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లి మౌలిక సదుపాయాల పరిష్కారానికి

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామీ-చింతకింది కుమారస్వామి



**నల్లబెల్లి, నవంబర్ 6 (ప్రజా జ్యోతి):** నల్లబెల్లిలో మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతకింది కుమారస్వామి నేతృత్వంలోని బృందం గురువారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.ప్రధాన రహదారిపై డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిందని, అంతర్గత రోడ్లు సన్నగా ఉండి నీరు నిల్వలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సంతకు ప్రత్యేక స్థలం, సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే బీసీ, చేతివృత్తిదారుల కోసం వ్యాపార కేంద్రాలు నిర్మించాలన్న కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపాదనలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ . సిపిఎం మండల కార్యదర్శులు కడియాల క్రాంతి కుమార్. బొడిగ సమ్మయ్య. ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి పరికి కోర్నెల్. కోల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ క్రీడలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన వాణి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థి

**రేగొండ ప్రజాజ్యోతి నవంబర్ 6:** 69వ ఎస్ జి ఎఫ్ ఐ క్రీడలలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ములుగు జిల్లాలో నిర్వహించిన జిల్లాలో నిర్వహించిన అండర్ 17 కబడ్డీ క్రీడలలో అత్యంత ప్రతిభ కనబరిచిన వాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాల చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి జనగం ప్రదీప్ రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు ములుగు జిల్లా ఎస్జీఎఫ్ఐ సెక్రటరీ బలుగూరు వేణు ఒక ప్రకటనలో తెలిపారు.రేపు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి క్రీడలలో ప్రదీప్ పాల్గొననున్నాడు.ఈ కార్యక్రమంలో పిఈటీ సుమన్,ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.



# జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థి శ్రీతేజ్

**దామెర, నవంబర్ 06 (ప్రజాజ్యోతి):** ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్.జి.ఎఫ్ ఆధ్వర్యంలో 17 సంవత్సరాల బాలబాలికల హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలు నవంబర్ 2న పైడిపల్లి గ్రామ క్రీడా మైదానంలో నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పులుకుర్తి పదవ తరగతి విద్యార్థి గోవిందు శ్రీతేజ్ అద్భుతమైన ఆటతీరుతో ఆకట్టుకుని మహబూబ్‌నగర్ జిల్లాలో నవంబర్ 7 నుండి 9 వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు జుమ్మ, ఉపాధ్యాయులు పి.డి.జట్టి రాజేశ్వర్, పులుకుర్తి గ్రామ బీజేపీ పార్టీ మాజీ కార్యదర్శి గన్ను సతీష్ విద్యార్థికి ప్రయాణ సౌకర్యం కల్పించి మహబూబ్‌నగర్‌కు పంపించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి వర్షం శ్రీను, కారోబారి ఆనంద్, గ్రామ ప్రముఖులు విద్యార్థిని అభినందించారు.



## ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**- డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్**



**వరంగల్ సిటీ, నవంబర్ 06(ప్రజాజ్యోతి):**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాల మేరకు డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ గురువారం నర్సంపేట మండల పరిధిలోని భానోజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం నర్సంపేట లో పర్యటించి అసంక్రమిత సంక్రమిత వ్యాధుల పైన అవగాహన కల్పించారు. అసంక్రమిత వ్యాధులు, హైపర్ టెన్షన్, మధుమేహం, క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు మొదలగు వాటిని రాకుండా ప్రజలు ఆరోగ్య అలవాట్లను పాటిస్తూ వ్యాధుల నిర్ధారణ అయిన వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలతో తగిన చికిత్సలు తీసుకోవాలని కోరినారు. ఒక్కసారి ఈ వ్యాధులు వ్యాపిస్తే నిరంతరము డాక్టర్ పర్యవేక్షణలో పరీక్షలు చికిత్సలు తీసుకొని వ్యాధులు ఎక్కువగా కాకుండా జాగ్రత్త పడాలని జీవనశైలు మార్పు తీసుకురావాలని తెలిపినారు. అలాగే వర్షాల వలన వ్యాప్తి చెంది వ్యాధులు మలేరియా ఫైలేరియా చికెన్ గునియా మెదడువాపు డెంగ్యూ తీవ్రమైన నీళ్ల విరోచనాలు వస్తే వాటిని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలతో చికిత్సలు తీసుకోవాలని తెలిపినారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ పరిశుభ్రమైన నీటిని ఆహారమును మాత్రమే తీసుకొని వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండాలని కోరినారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నిరంతరము ప్రజల ఆరోగ్య అవసరాలకు పనిచేస్తుంది వారిని సంప్రదించి తగు సూచనలు తీసుకొని పాటించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్, ఆరోగ్య విద్యా బోధకురాలు వసంత, ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మారేడుగొండ చెరువులో చేప పిల్లలను వదిలిన కలెక్టర్

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లాలో చేపల ఉత్పత్తి పెంపుతో పాటు మత్స్యకారుల ఆర్థిక స్థితి మెరుగుపరచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తెలిపారు. గురువారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీ దేవిపేట గ్రామంలోని మారేడు గొండ చెరువులో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ %ఉ% స్పెషల్ ఆఫీసర్ హన్మంత రావు,జిల్లా మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షుడు సాదు రఘు,జిల్లా మత్స్య శాఖ అధికారి టి.సల్మాన్ రాజు,లక్ష్మీదేవిపేట సొసైటీ అధ్యక్షుడు సాదు శంకర్‌లతో కలిసి చేప పిల్లలను వదిలారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 2025-2026 సంవత్సరానికి (478)సీజనల్ చెరువులు, (02)రిజర్వాయర్ లు(08) పెరినియల్ చెరువులలో 1,57,55,224 లక్షల చేప పిల్లల విడుదల/పంపిణీ కొరకు అన్నిఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందనిఅన్నారు. చేప పిల్లల పంపిణీ ద్వారా చేపల ఉత్పతి దిగుబడులు పెరగడం, మత్స్యకారుల ఆదాయం గణనీయంగా పెరగడం,దళారుల ప్రమేయం తగ్గడం,మత్స్యకారులు స్వేచ్ఛగా అమ్ముకోవడం వలన గ్రామీణ ప్రాంతాలలోని వినియోగ దారులకు తాజా చేపలు అందుబాటు ధరలకు దొరకడం,ఇతర ప్రాంతాలకు ఎగుమతులు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిషరీస్ టెక్నికల్ ఆఫీసర్ పి.రమేష్, ఎఫ్ఎఎన్. మౌనిక,ప్రజా ప్రతినిధులు,మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.



## జీవనజ్యోతి మండల సమాఖ్య సమావేశంలో

# మహిళా అభివృద్ధికి కీలక నిర్ణయాలు

- ఐకెపి కొనుగోలు కేంద్రాలు బలోపేతం,రైతులకు మద్దతు ధర హామీ
- వనిత టీ స్టాళ్లు ద్వారా గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు
- సోషల్ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా మహిళలలో అవగాహన



**తరిగొప్పుల, నవంబర్ 6 (ప్రజాజ్యోతి):**
జీవనజ్యోతి మండల సమాఖ్య ప్రత్యేక సమావేశాన్ని ఈరోజు తరిగొప్పుల రైతు వేదికలో నిర్వహించారు. సమావేశానికి మండల సమాఖ్య అధ్యక్షురాలు,మాధవి మరియు 20 గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంపై సమగ్ర చర్చ జరిగింది. సమావేశాన్ని ప్రారంభించినమండల సమాఖ్య అధ్యక్షురాలు మాధవి మాట్లాడుతూ"ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని మార్చి 8, 2024న లాంఛనంగా ప్రారంభించింది. అప్పటి నుంచి పథకం కింద అనేక కార్యక్రమాలు అమలవుతున్నాయి" అని తెలిపారు. అదనంగా, జిల్లా సీఈఓ దివ్య ఇచ్చిన ఆదేశాలను సమావేశంలో సభ్యులకు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 70 లక్షల మహిళలు మాత్రమే సంఘాల్లో సభ్యులుగా ఉన్నారని, ఇంకా 30 లక్షల మందిని కొత్తగా సంఘాల్లో చేర్పించాలని సీఈఓ సూచించినట్లు వివరించారు.సీఈఓ సూచనల మేరకు మండలంలో కింది 4 రకాల మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలి అని సూచించారు. వికలాంగుల సంఘాలు వృద్ధుల సంఘాలు కిషోర్ బాలికల సంఘాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం లో ఏపీఎం నరేందర్ సీసీలు రాములు కుమారస్వామి రామచంద్రం జిల్లా సిఆర్పి లు పలు గ్రామాల అధ్యక్షురాళ్లు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతుల వివరాలు త్వరగా సేకరించాలి

**వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ**

ఖానాపూర్ మండల వ్యాప్తంగా ఇటీవల తుఫాన్ కారణంగా నష్టపోయిన వరి పంటల వివరాలను త్వరగా సేకరించాలని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ మండల వ్యవసాయ అధికారులకు సూచించారు. ఈ మేరకు ఖానాపూర్, అయిన పల్లి వ్యవసాయ క్లస్టర్ పరిధిలో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరి పంటలను ఏడిఏ దామోదర్ రెడ్డి తో పాటు గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాధికారులకు పలు సూచన చేశారు. ప్రభుత్వ గడువులోపు సర్వే పూర్తి చేసి వరి పంట నష్టపోయిన రైతుల వివరాలను యాప్ లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్, ఏఈఓ లు చందన, రాజ్ కుమార్ ఉన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**

**వెంకటాపూర్ నవంబర్ 6(ప్రజా జ్యోతి):**
ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు. గురువారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో ఇందిరా క్రాంతి పథం ఆధ్వర్యంలో వెన్నెల గ్రామైక్య మహిళా సంఘం ద్వారా నడుపుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని, దళారులు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయవద్దని, ఎప్పటికప్పుడు ట్యాబ్ లో రైతుల వివరాలు నమోదు చేసి మద్దతు ధర,బోనస్ ఎప్పటికప్పుడు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాప్యం చేసినచో తక్షణమే చర్య తీసుకోకపోవడం జరుగుతుందని ఆదేశించారు. అనంతరం కొనుగోలు కేంద్రంలో ధాన్యం తేమ శాతం చూసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ పౌరసరఫరాలశాఖ బి.రాం పతి,తహశీల్దార్ గిరిబాబు ఆర్ఐ సుధాకర్,ఏఈఓ దయాన, ఏపీఎం ధర్మేందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నోజు సూర్య నారాయణ,వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సేద సారంగం, యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు కట్టెకోళ్ల వెంకటేష్,గ్రామ కమిటీ అధ్యక్షుడు కొండ తిరుపతి,మాజీ ఎంపిటిసి బానోత్ భాస్కర్,నక్క సదయ్య,నాయకులు వీరగాని సాంబయ్య,అజ్మీర హరీష్,తండ రమేష్,అంతటి రాము,ముడిగే రాజు కుమార్,ఎంబటి సదయ్య, సిసిలు శేరి ఐలయ్య,సమ్మక్క, వెన్నెల గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు కొత్తపెల్లి శ్రావణి, కొనుగోలు సెంటర్ ఇంచార్జి చిర్ర స్వర్ణ లత,సంఘ నాయకులు జాడి రమ,కుమ్మరి లత,వీరగాని రమా దేవి ,కందికొండ అన్నపూర్ణ,బుక్ కీపర్ రమేష్,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## జన విజ్ఞాన వేదిక రిఆధ్వర్యంలో చెకుముకి పోస్టర్ ఆవిష్కరణ




**తరిగొప్పుల, నవంబర్ 6 ప్రజాజ్యోతి:**
తరిగొప్పులపాఠశాలవిద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక (జెవివి) చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహిస్తున్నట్టు మండల విద్యాధికారి నెల్లుట్ల జానకి తెలిపారు. గురువారం తరిగొప్పుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా విద్యాధికారిని మాట్లాడుతూ "విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవరుచుకునేందుకు చెకుముకి టాలెంట్ టెస్ట్ మంచి వేదిక. అందరూ ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న జెవివి సభ్యులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో (జెవివి) మండల కన్వీనర్ ఆవుల అమర్ నాథ్, ప్రధానోపాధ్యాయురాలు పాలేపు విజయ, ఉపాధ్యాయులు యూసుఫ్ పాషా, దొంతుల శ్రీనివాస్, నాగవెల్లి అనిత, కవిత శ్రీ, కుమారస్వామి, సంధ్య, వసంత్ నాయక్, నాగార్జున, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన

### మాజీ ఎంపీపీ కాగితాల శంకర్-50 కేజీల బియ్యం అందజేత



**దామెర, నవంబర్ 6 (ప్రజాజ్యోతి):**
కొద్దిరోజుల క్రితం మృతి చెందిన చింతం పోచమ్మ కుటుంబాన్ని దామెర మండల తాజా, మాజీ ఎంపీపీ కాగితాల శంకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కలువాల రాజేశ్వరరావు, చింతం జేమ్స్, కాలసాని సాంబయ్య, ఒడ్డెపెల్లి కుమార్, సంగాల కిషోర్, సంగాల మొగిలి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ శిలాఫలకం ధ్వంసం

### పార్టీ నాయకుల ఆగ్రహం

**పరకాల, నవంబర్ 06,(ప్రజా జ్యోతి):**



పరకాల పట్టణంలోని పాడి జైపాల్ ఇంటి నుండి చలివాగ్ వరకు నిర్మించిన సిసి రోడ్‌పై గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ శిలాఫలకాన్ని గురువారం గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ ఘటనపై పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాల గుర్తుగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ధ్వంసం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. "ఇది కేవలం రాతి శిలాఫలకం కాదు, ఇది మా పార్టీ అభివృద్ధి దృక్పథానికి చిహ్నం. ఇలాంటి విధ్వంసక చర్యలను మేము సహించము," అని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను త్వరితగతిన గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పార్టీ నేతలు డిమాండ్ చేశారు. అలాగే, పరకాల మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందించి కొత్త శిలాఫలకాన్ని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పట్టణ కమిటీ కోరింది.

## గాంధీనగర్ గ్రామంలో ఊరి సమస్యలు విన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్

**ప్రజాజ్యోతి కొత్తపల్లి గోరి నవంబర్ 6:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కొత్తపల్లి గోరి మండలం గాంధీనగర్గ్రామంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు గ్రామ ప్రజల పిలుపుమేరకు గ్రామంలో పర్యటించివారి గ్రామం సమస్యల మీద మాట్లాడడం జరిగింది .గాంధీనగర్ భూలక్ష్మి సెంటర్లో గ్రామ ప్రజలంతా వారికున్న సమస్యలు టిఆర్పి పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ కు వివరించడం జరిగింది.వారి సమస్యలు వారి ఊరికి ఎన్ని ప్రభుత్వాలు మారినా కూడా రోడ్లు తాగునీరు ఇందిరమ్మ ఇండ్లు వారి సొంత భూములకు పట్టాలు కెనాల్ కాల్వ గురించి గ్రామంలో ఉన్న అనేక సమస్యలు రైతు రుణ మాఫీ ఏవీ మాకు అందడం లేదని సంక్షేమ పథకాలకు మేము నోచుకోవడం లేదని ప్రభుత్వాన్ని ఎన్నుకున్న మాకు ఏమి న్యాయం జరగలేదని గత ప్రభుత్వం ప్రస్తుత ఎమ్మెల్యే ఎన్నో మాయ మాటలు చెప్పి మా ఓట్లు వేయించుకొని ఈరోజు అధికారంలోకి వచ్చి ఇంతవరకు మా గ్రామాన్ని మమ్మల్ని కనీసం కన్నెత్తి చూడలేదని ప్రజలు చెప్పడం జరిగింది.అనంతరం రవి పటేల్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఉన్నది ప్రజలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందించడం కోసం ఈ గ్రామంలో తాగునీరు లేదు, గృహకల్పన లేదు గ్రామపంచాయతీ నిర్మాణం కోసం గుంతలు తీసి సంవత్సరం కాలం దాటిపోయింది. కొత్తపల్లి గోరి నుండి



గాంధీనగర్ వరకు రోడ్డు మార్గం పూర్తిగా ధ్వంసం అయిపోయింది కొద్దిగా ఉప్పు ఇల్లు ఉన్న ప్రజలు ఇందిరమ్మ ఇల్లు వస్తుందని వారి ఇంటిని కూల్చుకొని నాలుగు రేకులు వేసుకొని ఒకే గదిలో జీవిస్తున్నారు వారి పరిస్థితి చాలా దయనీయంగా ఉంది కావున తక్షణమే అధికారులు నియోజకవర్గ ఎమ్మెల్యే గారు వెంటనే స్పందించి గాంధీనగర్ ప్రజలకు ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చాలని లేని ఎడల గ్రామ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలకు దిగుతామని రవి పటేల్ హెచ్చరించడం జరిగింది.

## మెంథా తుఫాన్ వల్ల నష్ట పోయిన పంటలను క్షేత్ర స్థాయి లో పరిశీలించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా

**ప్రజా జ్యోతి జఫర్ గఢ్‌నవంబర్ 06:**
గురువారం రోజున జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా జఫర్ గడ్ మండలంలోని సాగరం, .టీ. బి . తండా గ్రామంలోని రైతు వేసిన వరి పంట పొలాలను మెంథా తుఫాన్ వర్షాల వలన నష్టం జరిగిన పొలాలను క్షేత్ర స్థాయి లో సందర్శించి పరిశీలించడం జరిగింది. నష్ట తీవ్రతను పరిశీలించి రైతుల తో మాట్లాడడం జరిగింది. పంట నష్ట నమోదు గురించి డి ఏ ఓ, ఏఓ, ఏ ఈ ఓ లను అడిగి తెలుసుకొని త్వరగా ఆప్ లో అప్లోడు చేయమని చెప్పడం జరిగింది.తర్వాత సాగరం గ్రామంలోని చెరువు నిండి అధిక వర్షాల వలన వరి పంట పొలాలు ఇసుక మేటలు వేసిన పొలాలను క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. సాగరం గ్రామ రైతులతో కూడా మాట్లాడి నష్ట పోయిన పంటల నమోదు పూర్తి చేసి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, ఘనపూర్ రెవిన్యూ డివిజనల్ అధికారి



వెంకన్న, తహసీల్దార్ రాజేష్ రెడ్డి,ఆర్ ఐ బల రాములు, మండల్ వ్యవసాయ అధికారి చంద్రన్ కుమార్, ఏ ఈ ఓ లు శిరీష, రవి, సాగరం, టీబి తండా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన ప్రైవేట్ కళాశాలలు




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 06, (ప్రజాజ్యోతి):**
ప్రభుత్వం విడుదల చేయని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు హనుమకొండలో రోడ్డెక్కాయి. డిగ్రీ అండ్ పీజీ కాలేజీల వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్. సుందర్ రాజ్ యాదవ్ నేతృత్వంలో కళాశాలలకు తాళం వేసి నిరవధిక బంద్ చేపట్టి, కలెక్టరేట్ ఎదుట రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సుందర్ రాజ్ మాట్లాడుతూ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదలలో ప్రభుత్వం జాప్యం చేయడంతో కళాశాలలు, అధ్యాపకులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి కళాశాలలు నడుపుతున్న పరిస్థితి ఏర్పడిందని, వేతనాలు, అద్దెలు, బిల్లులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.తమ సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.



తరువాత యాజమాన్య ప్రతినిధులు కలెక్టర్ స్నేహ శబరీష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వేణుమాధవ్, సంజీవ్ రెడ్డి, నారాయణ రెడ్డి, కృష్ణమోహన్, హరేందర్ రెడ్డి, శ్రీనివాస్‌తో పాటు డిగ్రీ, పీజీ కళాశాలల యాజమానులు, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలును పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్





**పరకాల, నవంబర్ 06,(ప్రజా జ్యోతి):** పరకాల లోని ధనలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్ లో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు ప్రక్రియను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎంత పత్తిని కొనుగోలు చేశారని, రైతులు తమ పంట ఉత్పత్తిని విక్రయించేందుకు కపాస్ యాప్ లో నమోదు చేస్తున్నారా అని, తేమశాతం ఎలా పరిశీలిస్తున్నారని, జిన్నింగ్ మిల్ పరిధిలో ఎంత కాటన్ రానుందనే వివరాలను మార్కెటింగ్ అధికారులు, సీసీఐ అధికారులు కలెక్టర్ కు వివరించారు. మూడు రోజుల క్రితం జిన్నింగ్ మిల్లు లో పత్తి కొనుగోలు ప్రారంభమైందని, ఇప్పటివరకు పత్తి కొనుగోలు కేంద్రానికి 13 మంది రైతులు 140 క్వింటాల పత్తిని తీసుకురాగా కొనుగోలు చేసినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. పత్తి కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకువచ్చిన పత్తిని త్వరగా కొనుగోలు చేయాలని, పత్తిని విక్రయించిన రైతులకు త్వరగా డబ్బులు వారి ఖాతాకు జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. రైతులు ఎక్కడ ఇబ్బంది పడకుండా ఉండేందుకు కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పాట్లను అధికారులు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, సీసీఐ అధికారి ప్రకాష్, పరకాల మార్కెట్ సూపర్వైజర్ వేణుగోపాల్, ఇతర అధికారులతో పాటు జిన్నింగ్ మిల్లు యాజమాన్యం, రైతులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

**నాగారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం**

**పేదల కళ్ళలో ఆనందం నింపడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**





**పరకాల, నవంబర్ 06,(ప్రజా జ్యోతి):** గురువారం పరకాల మండలం నాగారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం లో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఇండ్ల ప్రారంభోత్సవం చేశారు. అంతకుముందు డప్పు చప్పుళ్ళు, కోలాటాలు, బోనాలతో ఎమ్మెల్యే, కలెక్టర్, అధికారులకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వీట్ తినిపించి, శాలువాలతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని నాగారం గ్రామంలో ప్రథమంగా ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. పేదల కళ్ళలో ఆనందం నింపడమే ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను అందజేస్తుందన్నారు. గ్రామంలోని సిద్దోజు సరిత, తూముల స్వరూప, కలకొండ రమాదేవి, బొజ్జ శ్రీమతి, జాలిగపు శోభ, చిట్టిరెడ్డి భాగ్యలక్ష్మి, గౌరు శిరీషా అనే లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ, గృహ నిర్మాణ శాఖ పీడీ హరికృష్ణ, డీఈ రవీందర్, తహసీల్దార్ విజయలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**ఎస్సై రాహుల్ రెడ్డి**



**ఎల్లారెడ్డిపేట నవంబర్ 6( ప్రజా జ్యోతి):** వీర్నపల్లి మండలం బంజేరు గ్రామానికి చెందిన పారు పెల్లి లక్ష్మి ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. తన భర్త పారుపెల్లి దేవరాజు మరియు కళ్యాణ్ ఇద్దరు తన కూతుర్ని హాస్టల్లో దింపి వస్తూ ఉండగా గొల్లపల్లి బస్టాండ్ వద్ద కు రాగానే ఆరు గంటల ప్రాంతంలో అతివేగంగా ద్విచక్ర వాహనం నడుపుకుంటూ జాగ్రత్తగా డివైడర్ బండిని ఢీకొట్టగా దేవరాజు కుడికాలు విరిగింది వెంటనే స్థానికులు మాకు ఫోన్ చేసి తెలుపగా మా బావ నరసయ్య హాస్పిటల్కు తరలించారు అనంతరము విరిగినది కాలుకు ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలిపారు . ఆ జాగ్రత్త నడిపి ఢీ కొట్టిన గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ చెందినది ఏదండి శ్రీనివాస్ రెడ్డి లైన్మెన్ ను అజాగ్రత్తగానడిపి నా భర్తను ఢీ కొట్టిన వారిపై కేసు నమోదు చేయాలని కేసు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. దర్యాప్తు చేసి కేసు నమోదు చేసినట్టు పోలీస్ తెలిపారు.

## ఉరి వేసుకుని. యువకుడి. ఆత్మహత్య

**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 5. (ప్రజా జ్యోతి):**



కాల్వ శ్రీరాంపూర్. మద్యానికి. బానిసై .వద్దు .అని. కుటుంబీకులు .మందలించగా. తీవ్ర .మనస్థాపనకు .గురై. చీరతో .దూలానికి. ఉరివేసుకొని .ఆత్మహత్యకు. పాల్పడిన .సంఘటన కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో గురువారం రోజున చోటుచేసుకుంది. కుటుంబీకులు పోలీసులు తెలిపిన వివరాల పతనం ప్రకారం యువకుడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి .కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .గంగారం. గ్రామానికి చెందిన నీరటిరాజు. 33 సంవత్సరాల యువకుడు. మద్యానికి .బానిసై పనులు సక్రమంగా చేసేటి వాడు కాదు. మద్యం తాగవద్దని. కుటుంబీకులు .మందలించగా. తీవ్ర మనస్థాపనకు .గురై. ఇంట్లో ఎవరు లేని సమయంలో .చీరతో దూరానికి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి .భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబీకులు .పోలీస్ స్టేషన్లో. ఫిర్యాదు చేయగా .కేసు నమోదు. చేసి శవాన్ని పోస్టార్టం .నిమిత్తం .ఆసుపత్రికి .తరలించినట్లు .పోలీసులు తెలిపారు.

## టీఎన్జీవో యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశం



**కరీంనగర్ టౌన్, నవంబర్ 6( ప్రజాజ్యోతి):** టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సమావేశం నగరంలోని టి ఎన్ జి ఓ భవనంలోజిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగుల, పెన్షన్ సమస్య, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఆలస్యం, ఉద్యోగులపై జరుగుతున్న దాడులు, 317 జీవో ప్రభావం వంటి అనేక కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంగం లక్ష్మణరావు జిల్లా కార్యవర్గ సమావేశ తీర్మాన ప్రతులను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఓంటేల రవీందర్ రెడ్డి జిల్లా ట్రెజరర్ ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి రాగి శ్రీనివాస్ గూడ ప్రభాకర్ రెడ్డి సందీప్ రావు సర్దార్ హర్మేందర్ సింగ్ హరికృష్ణకరీంనగర్ పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ కార్యదర్శి వెలిచాల సుమంత్రావు తిమ్మాపూర్ యూనిట్ అధ్యక్షులు పోలు కిషన్ కార్యదర్శి నాగరాజు రూరల్ అధ్యక్షులు వాస్తవిక్ గౌడ్ కార్యదర్శి కొమ్మెర శ్రీనివాసరెడ్డి చొప్పదండి అధ్యక్షులు కామ సతీష్ కార్యదర్శి గిరిధర్ రావు హుజురాబాద్ అధ్యక్షులు చింతల సందీప్ మరియు జిల్లా నాయకులు ఇరుమల్ల శారద రమేష్ గౌడ్ సునీత శంకర్ యాదవ్ ప్రసాద్ రెడ్డి అనిల్ కుమార్ మమ్మీత్ సింగ్ ఎవి .రాజేశ్వరరావు జలాలుద్దీన్ అక్బర్ గోవింద ప్రతి శ్రీనివాస్ భీమ్ రావు బల్బీర్ సింగ్ మల్క రాజేశ్వరరావు పవన్ కుమార్ నగేష్ గౌడ్ వెలిచాల శ్రీనివాసరావు సరిత విజయలక్ష్మి రాధాకృష్ణారెడ్డి కొండయ్య రాజమల్లయ్య హరిప్రియ సుస్మిత లవ కుమార్ సుధాకర్ రెడ్డి లత కరుణాకర్ అస్గర్ అలి కమలాకర్ శంషుద్దీన్ శ్రీనివాస్ నరసయ్య కోట రామస్వామి రాజు నారాయణ తదితరులు పాల్గొన్నారు.